చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, నవంబర్ 1 : రైతులు సాగుచేసిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు, నాగారంలో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దని కోరారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విక్రయించిన 48గంటల్లోనే బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కతలప్ప, సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో రాజేంద్ర అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత..

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 1 : అడ్డాకుల మండలంలోని పొన్నకల్‌కు చెందిన కొమ్ము కిషన్‌కు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యం కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.లక్షా 50వేల ఎల్‌వోసీని ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

జడ్చర్ల, నవంబర్ 1 : జడ్చర్ల మున్సిపాలిటీలోని పాతబజార్ పెద్దగుట్ట వద్దగల హజ్రత్ అలీమ్‌షా కలీమ్‌షా దర్గాను శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సందర్శించారు. ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

రచనలతో న్యాక్ గ్రేడ్ పెంచేందుకు దోహదం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 1 : యూనివర్సిటీ ఆచార్యులు, అధ్యాపకులు జర్నల్స్, బుక్స్ రాయడం ద్వారా పీయూ న్యాక్ గ్రేడ్ మరింత మెరుగుపడుతుందని వైస్ ఛాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. ఫార్మసీ కళాశాల విభాగాధిపతి ప్రభాకర్‌రెడ్డి రచించిన ఫార్మసిస్టు గ్రేడ్-2 పుస్తకాన్ని పీయూ వీసీ చాంబర్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఫార్మసిస్టు గ్రేడ్-2 ఉద్యోగాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు లైబ్రరీ ఈ బుక్స్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్, ఓఎస్డీ టూ వీసీ మధుసూదన్‌రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ నూర్జహాన్, విభాగాధిపతి ప్రభాకర్‌రెడ్డి, చిన్నాదేవి, ఈశ్వర్, సైలస్, సుజాత, రవికాంత్ పాల్గొన్నారు.

కాంప్రహెన్సీవ్ హ్యాండ్ బుక్ ఆవిష్కరిస్తున్న వీసీ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్, పుస్తక రచయిత

ఓటరు నమోదుపై అవగాహన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 1 : ఓటరు నమోదుపై శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

మార్మోగిన కురుమూర్తి గిరులు

చిన్నచింతకుంట, నవంబర్ 1 : మండలంలోని అమ్మాపురం సమీపంలో కాంచనగుహలో వెలిసిన శ్రీకురుమూర్తి స్వామి ఆలయం శుక్రవారం గోవింద నామస్మరణతో మార్మోగింది. కార్తీకమాసం ప్రారంభం కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 1 : క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ట్రస్మా గౌరవాధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్, ఏపీజీవీబీ మేనేజర్ రవీందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ మైదానంలో ఎండీసీఏ చీఫ్ ప్యాట్రన్ దివంగత జలజం సత్యనారాయణ క్రికెట్ టోర్నీకి ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ట్రోఫీ కోసం జిల్లాలోని 26 పాఠశాలలు పాల్గొన్నాయి. కార్యక్రమంలో వినోద్, అరుణ్, బాలు, సోహేల్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 1 : ఆన్‌లైన్ చెల్లింపులు, రాబడుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆచార్యులు రవి ఆకుల సూచించారు. శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతర్జాల-వాణిజ్య చెల్లింపులు-నూతన పోకడలు అనే అంశంపై ఉపన్యసించారు.

భావితరాలకు మార్గదర్శకులు

నారాయణపేట టౌన్, నవంబర్ 1 : భావి తరాలకు మార్గదర్శకులు సీనియర్ సిటిజన్స్ అని విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ వెంకట్రాములు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలకేంద్రంలో పలువురు సీనియర్ సిటిజన్స్‌ను పూలమాల, శాలువాలతో సన్మానించి సరస్వతీ మాత చిత్రపటాన్ని అందజేశారు.

సమస్యలపై పోరాడుదాం

మరికల్, నవంబర్ 1 : ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుదామని తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు అన్నారు. శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నవంబర్ 5న జిల్లా స్థాయిలో దీక్ష, 23న ఇందిరాపార్క్ వద్ద ధర్మాగ్రహ దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నారాయణపేటలో కుటుంబ సభ్యులతో కలిసి పటాకులు కాలుస్తున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

ఊట్కూరు : మండలకేంద్రంలో పటాసులు కాల్చుతున్న యువకులు

నారాయణపేట : పటాకులు కాల్చుతున్న మహిళలు, పిల్లలు

జిల్ జిల్ జిగేల్..

- భక్తిశ్రద్ధలతో దీపావళి వేడుకలు
- రెండు జిల్లాల్లో విరజిమ్మిన వెలుగులు
- ఉపవాసాలతో నోములు, వ్రతాలు ఆచరణ
- పటాకుల మోతలతో దద్దరిల్లిన పల్లె, పట్టణం
- చిన్నాపెద్ద తేడా లేకుండా సంబురం

దీపావళి వేడుకలను మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో వైభవంగా నిర్వహించారు. వెలుగు జిలుగులతో పల్లె, పట్టణం మురిసిపోయాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పటాకులు కాల్చుతూ ప్రజలు సంబురాలు చేసుకున్నారు. ఉదయాన్నే భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. వ్రతాలు, నోములతో ఉపవాసాలు ఉండి కుటుంబాలు చల్లగా ఉండాలని వేడుకున్నారు. వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

– నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్
నవంబర్ 1

గాధిర్యాల్ ఆంజనేయ స్వామి ఆలయంలో దీపాలను వెలిగిస్తున్న గ్రామస్తులు

మహబూబ్‌నగర్‌లోని రాంనగర్ కాలనీలో పటాకులు కాల్చుతున్న మహిళలు

దేవరకద్రలో పటాకులు కాలుస్తున్న చిన్నారులు

పక్కాగా సమగ్ర కుటుంబ సర్వే

- కలెక్టర్ విజయేందిర బోయి

మూసాపేట, నవంబర్ 1 : ప్రభుత్వం ఈనెల 6వ తేదీన చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం మూసాపేట మండలంలోని పోల్కంపల్లిలో నిర్వహిస్తున్న కుంటుబ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల, రాజకీయ వివరాల సేకరణకు ఈనెల 6వ తేదీన ప్రభుత్వం సమగ్ర సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.

సర్వే పరిశీలన..

భూత్పూర్, నవంబర్ 1 : మున్సిపాలిటీ పరిధిలోని 9, 1వ వార్డు(శేరిపల్లి)ల్లో సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు.

పరిశీలించిన జెడ్పీ సీఈవో..

జడ్చర్ల, నవంబర్ 1 : ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే శుక్రవారం జడ్చర్ల మండలంతోపాటు మున్సిపాలిటీలో ప్రారంభమైంది. జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి ఎన్యుమరేటర్ల సర్వేకు సంబంధించిన మెటీరియల్‌ను పంపిణీ చేశారు. మున్సిపాలిటీతోపాటు మండలంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జెడ్పీ సీఈవో సర్వేను పరిశీలించారు.

39 గ్రామాల్లో ప్రారంభం..

మక్తల్, నవంబర్ 1 : మండలంలోని 39 గ్రామ పంచాయితీల్లో శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినట్లు ఎంపీడీవో రమేశ్ తెలిపారు. సంగంబండ, గుర్లపల్లి గ్రామాల్లో సర్వే విధానాన్ని ఎంపీడీవో పరిశీలించారు.

శేరిపల్లిలో సర్వే ఇండ్లను తెలుసుకుంటున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

కోస్గి : నాచారంలో మాట్లాడుతున్న కలెక్టర్

పొరపాట్లు రానీయొద్దు..

నవాబ్‌పేట, నవంబర్ 1 : సమగ్ర కుటుంబ సర్వేలో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని ఎంపీడీవో జయరాంనాయక్ సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో భద్రూనాయక్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పొరపాట్లు చేయొద్దు

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

కోస్గి, నవంబర్ 1 : ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కోస్గి మండలం నాచారంలో ఆమె పర్యటించి ఇంటింటి సర్వేను పరిశీలించారు. వివరాల నమోదు జాగ్రత్తగా చేయాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

చెన్నయ్య మృతదేహం వద్ద పూలమాల ఉంచి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, నవంబర్ 1 : అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ కేసులతో బెదిరింపులకు పాల్పడుతున్నదని, అయినా గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడొద్దని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని నాయినోనిపల్లి బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ అరుణ సోదరుడు చెన్నయ్య గురువారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం గ్రామానికి వెళ్లి చెన్నయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం హన్వాడలోని బుద్ధుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాలకిష్టయ్య, చిన్న చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు చెన్నయ్య, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, నాయకులు జంబులయ్య, మాధవులుగౌడ్, శ్రీనివాసులు, యాదయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

షీటీమ్స్‌తో మహిళలకు భద్రత

మహబూబ్‌నగర్, నవంబర్ 1 : షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా ఉంటుందని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి అన్నారు. అక్టోబర్ నెలలో జిల్లాలో షీటీమ్స్ పనితీరుపై ఎస్పీ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు ఫిర్యాదులు రాగా రెండు కేసులు నమోదు చేసి రెండు కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. అలాగే 15చోట్ల అవగాహన కార్యక్రమాలు, 40 హాట్‌స్పాట్ విజిట్ చేసినట్లు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా జిల్లా షీటీమ్ నెంబర్ 8712659365కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.

క్రీడాకారులు ప్రతిభ చాటాలి

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), నవంబర్ 1 : క్రీడాకారులు నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రతిభ చాటాలని శాట్స్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. చిన్నచింతకుంట మండలం అల్లీపూర్‌లో ఇందిరమ్మ మినీ ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కబడ్డీ అండర్-19 బాలురకు కబడ్డీ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి హాజరై క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈనెల 3వ తేదీ నుంచి అడ్డాకుల మండలం రాచాలలో నిర్వహించే ఎస్‌జీఎఫ్ బాలుర అండర్-19లో నైపుణ్యాన్ని చాటాలన్నారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

మక్తల్/ఊట్కూర్, నవంబర్ 1 : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకులను పురస్కరించుకొని శుక్రవారం ఊట్కూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేపట్టారు. అంతకు ముందు శ్రీరాంనగర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మక్తల్‌లో బీకేఆర్ ఫౌండేషన్ అధినేత సంగంబండ బాలకృష్ణారెడ్డి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు.

రెండు ఇండ్లలో చోరీ

జడ్చర్ల, నవంబర్ 1 : జడ్చర్ల మున్సిపాలిటీలోని సరస్వతినగర్ కాలనీలో రెండు ఇండ్లలో గురువారం రాత్రి చోరీ జరిగినట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. పవన్ అనే వ్యక్తి గురువారం దీపావళి పండుగకు తన స్వగ్రామం గంగాపూర్‌కు వెళ్లాడు. తిరిగి శుక్రవారం ఇంటికి రాగా, ఇంటితాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్లి చూడగా, 12తులాల బంగారం దొంగిలించినట్లు తెలిపారు. అలాగే మహేశ్వర్‌రెడ్డి ఇంట్లో 2తులాల బంగారం, 30తులాల వెండి దొంగతనం జరిగినట్లు తెలిపారు. వీరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ధన్వాడ, నవంబర్ 1 : మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల ఇంటర్ విద్యార్థి సిద్దార్థ అండర్-17 రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ రాజారాం, పీడీ రామ్మోహన్‌గౌడ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 2 నుంచి 5వ తేదీ వరకు మహబుబాబాద్‌లో నిర్వహించే 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడల సమాఖ్య అండర్-17 బాలబాలికల పోటీల్లో పాల్గొంటారన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఏర్పాట్లు

మూసాపేట, నవంబర్ 1 : అడ్డాకుల మండలంలోని రాచాలలో ఆదివారం నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో కురుమూర్తి తెలిపారు. శుక్రవారం రాచాల పాఠశాలలో చేస్తున్న ఏర్పాట్లును వారు పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం ఫయాజొద్దీన్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అండర్-19 యోగా ఎంపికలు

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 1 : ఈనెల 4వ తేదీన జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఉమ్మడి జిల్లా అండర్-19 యోగా ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా ప్రధాన కార్యాదర్శి పాపిరెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్‌కార్డు, బోనఫైడ్, ఎస్ఎస్‌సీ ఒరిజినల్ మెమోతో హాజరు కావాలని కోరారు. వివరాలకు 939810797 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

పటేల్‌ను భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూబ్‌నగర్‌లో వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, ఉద్యోగులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 1 : మనమంతా భారతీయులమనే భావనను సుస్థిరం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు కోరారు. మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా భారత ప్రథమ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి అంకితమవుతామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శంకర్, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పటేల్ ఆశయాలను కొనసాగిద్దాం

నారాయణపేట టౌన్, నవంబర్ 1 : జాతీయ సమైక్యతవాది ఉక్కు మనిషి సర్దార్ వల్లాభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యయాదవ్, పట్టణ అధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. శుక్రవారం పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, నవంబర్ 1 : సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని గురువారం జడ్చర్లలో పటేల్ యువజన సంఘం, విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అనురాగిణి అనాథాశ్రమంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాజీ మంత్రి కమతం రాంరెడ్డి జయంతి

మహ్మదాబాద్, నవంబర్ 1 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మాజీ మంత్రి కమతం రాంరెడ్డి జయంతిని శుక్రవారం మహ్మదాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. మహ్మదాబాద్‌కు చెందిన ఆయన వ్యవసాయ క్షేత్రంలోని రాంరెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను
★ ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో టీమ్ లీడర్స్‌గా మహబూబ్‌నగర్ మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పని చేయుటకు M/F కావలెను. అర్హత 10th ఆపై. వయస్సు: 25 ఆపై . సంప్రు సెల్: 9393055164.
MBNR NT-331513

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748